05ATP25_05ATP25.qxd 25-03-2026 PM 10:14 Page 1



## పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా అధికారి



రికార్డును పరిశీలిస్తున్న డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి

**యాడికి, మార్చి 25 ప్రభాతవార్త**

వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా ఇమ్యునేజేషన్ అధికారి డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వ్యాక్సినేషన్ నిల్వలు, ఔట్ పేషెంట్ విభాగంలో ఆన్‌లైన్‌లో అబాతో కూడిన నమోదులను పరిశీలించారు. అలాగే రికార్డులతో పాటు క్షేత్రస్థాయిలో శిశువులకు అందుతున్న టీకాలు, ఆన్‌లైన్ నమోదు గురించి డాక్టర్ పరమేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో కాన్పుల వార్డులో ఉన్న పురిటి బిడ్డల ఆరోగ్య పరిస్థితిని ఆయన వారి తల్లులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్‌రెడ్డి, సిహెచ్‌ఓ జుబేదా, పిహెచ్‌ఎన్ శోభకుమారి, సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్, ఫార్మసిస్ట్ జ్యోతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరామస్వామి అలంకారంలో శ్రీరాముడు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 25 ప్రభాతవార్త**



శ్రీరామున్ని కోదండరామస్వామిగా అలంకరించిన దృశ్యం

పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వున్న ఆర్‌వి స్వామి కళ్యాణమండపంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా బుధవారం శ్రీరామచంద్రుడు కోదండరామస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వి స్వామి కళ్యాణమండపం పాలకవర్గం అధ్యక్షులు వంకదారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కామిశెట్టి నాగభూషణం, కార్యదర్శి కొత్తవెంకట ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శి పెండేకంటి చంద్రశేఖర్, కోశాధికారి కామిశెట్టి కిశోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పంటలసాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 25 ప్రభాతవార్త**

పంటలసాగుపై బుధవారం యాడికి మండలంలోని రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ పరిశోధన కేంద్రం రేకులకుంట భూసార పరీక్ష శాస్త్రవేత్త వెంకటరమణ హాజరై రానున్న ఖరీఫ్ సీజన్‌లో ఎల్ నినో ప్రభావం కారణంగా రైతులు ముందస్తుగా విత్తనం వేయడం, స్వల్ప కాలిక పంటలపై ఆసక్తి చూపాలన్నారు. అలాగే భూసార పరీక్షలు తప్పకుండా చేయించుకొని దానికి అనుగుణంగా ఎరువులను వినియోగించినట్లయితే ఖర్చు తగ్గించుకోవచ్చు భూసారాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఆత్మ బిటిఎం లావణ్య మాట్లాడుతూ రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా, వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, యాడికి, నిట్టూరు, కమలపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్ సి ఆర్ ఏ క్లియరెన్స్

- అనంతలో ఆనందం వెల్లువ
- కృతజ్ఞతలు తెలియజేసిన మన్నల సుబ్రహ్మణ్యం






ఆనందం వ్యక్తం పరుస్తున్న మన్నల సుబ్రమణ్యం. దళిత సంఘ నాయకులు.

**అనంతపురం రూరల్ , మార్చి 25 ప్రభాతవార్త**

ఆర్డీటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వం యఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ మంజూరు చేయడంతో అనంతపురం జిల్లాలో ఆనందం వెల్లి విరిసింది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన విదేశీ నిధుల అనుమతులు మళ్లీ పునరుద్ధరించబడటంతో ఆర్ డి టీ సేవలు తిరిగి పూర్తి స్థాయిలో కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే రామతీర్థ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మన్నల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ నిర్ణయం ప్రజల అవిశ్రాంత పోరాటానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ఆర్, డి టిపై ఏర్పడిన అనిశ్చితి తొలగిపోవడంతో వేలాది మంది పేదలు, రైతులు, విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త ఆశలు చిగురించాయని అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ విజయం ఒకేరోజులో సాధ్యపడలేదని, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, రాజకీయ పార్టీల సమిష్టి కృషి, నిరంతర ఉద్యమాల ఫలితమని తెలిపారు. గల్లీ స్థాయి నుంచి ప్రారంభమైన ఉద్యమాలు, గ్రామ గ్రామాల నుండి పోస్ట్ కార్డు ఉద్యమం ఢిల్లీ స్థాయికి చేరుకోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం స్పందించి యఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ మంజూరు చేసిందన్నారు. ఆర్ డి టి సంస్థ తిరిగి సేవలు అందించేందుకు మార్గం సుగమం కావడంతో జిల్లా ప్రజల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా పోరాటంలో భాగమైన అన్ని వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీ తలారి రంగయ్య మరియు జిల్లా ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాదిగ సంక్షేమ సేవా సంఘం నాయకులు సి. శంకరయ్య, సి. నాగరాజ, కోటంక మల్లేష్, చంటి, రాణా ప్రతాప్ లు కూడా ఆర్డీటీకి యఫ్, సి, ఆర్ ఏ రెన్యూవల్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

## కాలనీలో సమస్యలు తెలుసుకున్న మాజీ కౌన్సిలర్

**తాడిపత్రిఅర్బన్, మార్చి 25 ప్రభాతవార్త**



కాలనీవాసులతో మాట్లాడుతున్న రంగనాథరెడ్డి

తాడిపత్రి పట్టణంలోని 13వవార్డులో బుధవారం వార్డు మాజీ కౌన్సిలర్ రంగనాథరెడ్డి పర్యటించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన వార్డులో తిరుగుతూ వీధిలైట్లు, అండర్ డ్రైనేజీ, మంచినీటి కుళాయిలు, పారిశుద్ధ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు ఆయన చర్యలు చేపట్టారు.

## రసింపల్లి గ్రామంలో ఆధునిక మామిడి సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు దృశ్యం

**బుక్కపట్నం, మార్చి 25, ప్రభాతవార్త**

ఆధునిక సాంకేతికతల వినియోగం ద్వారా ఉద్యాన రంగంలో పురోగతి సాధించవచ్చని అధికారులు మామిడి రైతులకు సూచించారు. బుధవారం బుక్కపట్నం మండలం రాసింపల్లి గ్రామంలో ఆధునిక, మెరుగైన మామిడి సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డిజిటల్ గ్రీన్ ట్రస్ట్, ఉద్యాన శాఖ మరియు సెర్ప్ సమన్వయంతో సిఐఎస్సిఓ ప్రాజెక్ట్ భాగంగా నిర్వహించారు. బుక్కపట్నం, ముదిగుబ్బ, నల్లమడ, కదిరి, తలుపుల, ఓడీ చెరువు, పుట్టపర్తి, కొత్తచెరువు మండలాల నుండి మామిడి సాగు చేస్తున్న మహిళా రైతులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. డిజిటల్ గ్రీన్ ట్రస్ట్, ఉద్యాన శాఖ నిపుణులు అధిక సాంద్రత సాగు విధానాలు కీటకాలు, వ్యాధుల నిర్వహ ణనీటి ఆదా చేసే సాగు పద్ధతులు సేంద్రియ మరియు సమగ్ర పోషక నిర్వహణ విధానాలు మామిడి పండ్లను కీటకాలు, వ్యాధులు మరియు ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుండి రక్షించడానికి పండ్ల కవరింగ్, పద్ధతుల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. దీని ద్వారా పండ్ల నాణ్యత మరియు మార్కెట్ విలువ పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిడి బి. సుధర్శన్, జిల్లా ఉద్యాన అధికారి జి. చంద్రశేఖర్, సెర్ప్ డిపిఎం రామ్ మోహన్, ఉద్యాన అధికారి నవీన్, డిజిటల్ గ్రీన్ నుండి డా. జి. శ్రీకాంత్ పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

## అక్కమ్మగారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**రామగిరి, మార్చి 25 ప్రభాతవార్త**



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన రామగిరిలోగల అక్కమ్మ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని శాంతి హోమాలు, గణపతి, నవగ్రహ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామగిరిలోని శ్రీధర్‌స్వామి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా భక్తులు పూజలు చేయించారు. పూర్ణాహుతితో ఈ పూజా కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత కంటి అద్దాల పంపిణీ

**రామగిరి, మార్చి 25 ప్రభాతవార్త**



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

మండలంలోని పేరూరుగ్రామంలో శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో చికిత్సలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. బిజెపి నాయకులు కోడి రామ్మూర్తి, క్షేత్రాధికారి రాకేష్ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపినీ చేశారు. అదే విధంగా ఏప్రిల్ 2న పేరూరులో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం జరుగుతుందని వారు తెలిపారు. పేరూరులోని కొల్హాపురమ్మ ఆలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, కంటి చూపు మందగించిన వారు పాల్గొని ఉచితంగా సేవలు పొందవచ్చన్నారు.

## పోలేపల్లిలో రైతన్న మీ కోసం



పోలేపల్లిలో రైతన్న మీ కోసం ప్రచారం నిర్వహిస్తున్న అధికారులు

**రామగిరి, మార్చి 25 ప్రభాతవార్త**

మండలంలోని పోలేపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వ్యవసాయాధికారి కవిత, ఏఈఓ షరీఫ్, సిబ్బందితో కలిసి ఆ రైతన్న మీ కోసం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. అన్నదాత సుఖీభవ అందరికీ అందిందా అంటూ ఆరాతీశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు గురించి రైతులకు తెలియజేశారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం


- ఎన్ఎస్ గేట్ పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ ఫిరోజ్ బేగం




కార్యక్రమంలో పాల్గొన్న డిఎం హెచ్‌ఓ ఫిరోజ్ బేగం

**చెన్నేకొత్తపల్లి, మార్చి 25 ప్రభాతవార్త**

మండల, పరిధిలోని ఎన్ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో హెచ్‌పివి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని ఎన్ఎస్‌గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు, వీధుల గుండా తిరుగుతూ ర్యాలీపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 14 సంవత్సరాలు వయసు కలిగి 15 సంవత్సరాలు పూర్తి అయిన బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతున్నది అన్నారు. బాలికలకు ప్రమాదకరమైన జబ్బులు నివారణకు తోడ్పడుతుందన్నారు. బుధవారం, శనివారం రోజులలో తప్ప ప్రతిరోజు వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు 10 మంది బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వటం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ ఫిరోజ్ బేగం ఆకస్మికంగా సందర్శించారు పిహెచ్సి లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో యంఒపి, ఎంపీడీవో ఎంఈఓ, కార్యాలయ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

## దివ్యాంగులకు రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ త్రీ వీలర్ల ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న జెసి మోర్య భరద్వాజ్ కల్చర్

**పుట్టపర్తి (కల్చరల్), మార్చి 25, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లాలో రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ త్రీ వీలర్ల కోసం 2025 నవంబర్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు బుధవారం అర్హత శిబిరం (ఇంటర్వ్యూలు) నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ మోర్య భరద్వాజ్ అధ్యక్షతన, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ హాల్ లో నిర్వహించారు. ఈ శిబిరంలో 6 నియోజకవర్గ వర్గాలకు చెందిన 94 మంది విభిన్న ప్రతిభావంతులకు ఇంటర్వ్యూ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసయ్య, ఐసిడిఎస్ పి డి, ఆర్థోపెడిక్ సర్జన్ డిసిహెచ్ఎస్, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి , డి. డి. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా మేనేజర్, విభిన్నప్రతిభావంతుల సహాయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.భోజనం వసతులు కల్పించిన సామకోటి ఆదినారాయణ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం వద్ద దివ్యాంగులకు ఉచిత భోజన వసతిని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సమకూర్చారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు అందజేసేందుకు కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన దివ్యాంగులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. ఎండలు మండిపోతున్నందున కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన దివ్యాంగులు ఆకలి దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వారికి దగ్గరుండి భోజనాలు వడ్డించారు. మిట్ట మధ్యాహ్నం సమయంలో కలెక్టర్ కార్యాలయానికి దూరంగా ఆహారశాలలు ఉంటే అక్కడికి వెళ్లేందుకు ఇబ్బందులు పడే వారమని, సామకోటి ఆదినారాయణ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని భోజన సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏడాదిగా స్పందన లేక..ఎవరికీ ప్రదక్షిణ చేయలేక

:బాధితుల వినూత్న నిరసన

:అధికారి కుర్చీకి అందించిన వినతి



అధికారి అందుబాటులో లేకపోవడంతో ఖాళీ కుర్చీకి వినతి అందిస్తున్న దృశ్యం

**యాడికి(తాడిపత్రి), మార్చి 25, ప్రభాతవార్త**

తాము నెలల తరబడి తిరుగుతున్నా పరిష్కారం కాని సమస్యపై విసుగు చెందిన బాధితులు బుధవారం ఓ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. యాడికి మండలం సి.లక్షుంపల్లికి చెందిన ఎస్సీ కాలనీ వాసుల కుల దైవం సుంకులమ్మ గుడిని కొందరు కూల్చేసి ఆక్రమించుకున్నారని, ఆ ఆక్రమణలను తొలగించి ఆ స్థలాన్ని తమకు స్వాధీనం చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. బుధవారం ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో ఆయన కుర్చీకే బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో అక్కడ గుడి నిర్మాణం ఉండేదనడానికి రెవెన్యూ గ్రామ పటంలో ఆధారం కూడా ఉందని బాధితులు తెలిపారు. అలాంటి స్థలాన్ని ఆక్రమించుకున్న గంగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని ఖాళీ చేయించి బాధితులకు న్యాయం చేయమని ఏడాదిగా తిరుగుతున్నా ప్రయోజనం లేదని రాడికల్స్ పీపుల్స్ ఇండియా అంబేద్కరిస్ట్ పార్టీకి చెందిన నాయకులు నాగరాజు, కంబగిరి రాముడు, కిశోర్ తదితరులు ఆరోపించారు. స్థలం బాధితులకు స్వాధీనం చేస్తే తిరుమల తిరుపతి దేవస్థానం గుడి పున:నిర్మాణానికి ఆర్థిక సాయం చేసేందుకు సిద్ధంగా ఉందని వారు అన్నారు. అమ్మవారి స్థలాన్ని కౌలుకు ఇచ్చినట్లు అధికారులు చెప్పడం, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకుంటూ కాలయాపన చేయడం చూస్తుంటే అధికారులే ఆక్రమణలను ప్రోత్సహిస్తున్నట్లుందని వారు విమర్శించారు. జిల్లా స్థాయి అధికారులు కూడా దీనిపై స్పందించకపోవడం బాధాకరమని, అధికారులు ఇలాగే జాప్యం చేస్తే రోడ్డెక్కి ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.

## ఏపీటీఎఫ్ 1938 బెలుగుప్ప మండల కౌన్సిల్ సమావేశం..

మండల కమిటీ ఎన్నిక







వి.మారెన్న, ఎం.ఎరిస్వామి, సి.సూర్యనారాయణ

**బెలుగుప్ప, మార్చి 25 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బెలుగుప్పలో ఏపీటీఎఫ్ 1938 బెలుగుప్ప మండల కౌన్సిల్ సమావేశము నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ గోవర్ధన్ నాయుడు,కౌన్సిల్ పర్యవేక్షలుగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కౌన్సిల్ నిర్వాహకులుగా జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, జిల్లా నాయకులు హనుమంత నాయక్ హాజరై నూతన మండల కమిటీని కమిటీ సభ్యుల తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల మండల అధ్యక్షుడిగా మారెన్న, మండల ప్రధాన కార్యదర్శిగా ఎర్రిస్వామి, గౌరవ అధ్యక్షులుగా సి. సూర్యనారాయణ సహాధ్యక్షులుగా కుల్లాయప్ప నాయక్, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, జనార్ధన్ అదనపు కార్యదర్శిగా రామస్వామి, కార్యదర్శులుగా వెంకటేష్ నాయక్, సునీల్ కుమార్, గంగాధర్‌లను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా శ్రీనివాస్ నాయక్ ,హనుమంతు నాయక్, గోవర్ధన్ నాయుడు,వజీర్ భాష, సరిత, చెన్న బసయ్య, బ్రహ్మానందరెడ్డి, వెంకటేష్ నాయక్, రాజమోహన్ మహేశ్వర్ గౌడ్, ఎల్లప్ప, సురేష్ కుమార్, నాగార్జున రెడ్డి, రామకృష్ణ, బాలాజీ, ప్రేమ్ కుమార్, గోవిందు, గుండాలప్ప, మహేష్, వేణుగోపాల్, షాజహాన్, నరసింహులు మహిళా కమిటీ సభ్యులుగా శైలజ, సరస్వతి, కవిత భాయ్ ఆర్.సుగుణ బాయ్, శివలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైనటువంటి మండల కమిటీ సభ్యులు ఉపాధ్యాయుల ఆర్థిక ఆర్థికేతర సమస్యల సాధన మరియు విద్యారంగ సమస్యల సాధనకై కృషి చేస్తామని ఏపీటీఎఫ్ పోరాటాల్లో ముందుండి, ఏపీటీఎఫ్ ఆశయ సాధనకై పనిచేస్తామని తెలియజేశారు.

## సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**అగళి మార్చి 25 ప్రభాతవార్త**

దివ్యాంగులు పెన్షన్ పొందాలంటే తప్పనిసరిగా అంగవైకల్య నిర్ధారణ సర్టిఫికెట్ అవసరం ఈ సర్టిఫికెట్ పొందాలంటే ముందుగా సచివాలయంలో సదరన్ క్యాంప్ నిర్వహిస్తారు. అందులో స్లాట్ బుక్ చేసుకోవాలి ఇన్ని రోజులు వారము 15 రోజులు మాత్రమే స్లాట్ బుకింగ్ అవకాశం కల్పించేవారు. ఇప్పుడు అలా కాకుండా ప్రతి సోమవారం మంగళవారం రోజు స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించారు. నెలలో రెండు నెలలో కాక ప్రతి వారం సోమవారం మంగళవారం రోజు బుకింగ్ అవకాశం కల్పించారు స్లాట్ బుకింగ్ అయిన అనంతరం పెద్ద ఆసుపత్రికి పంపి వైద్యులచే యించి అంగవైకల్యం పర్సంటేజ్ ను నిర్ధారిస్తూ సర్టిఫికెట్ను పంపిణీ చేస్తారు ఆ సర్టిఫికెట్ ఆధారంగానే దివ్యాంగులకు పెన్షన్ వస్తుంది ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినం చేసుకోవాలి.

## సిమ్స్ హాస్పిటల్ సకాలంలో పన్ను చెల్లించి పంచాయతీకి ఆదర్శంగా నిలిచారు

డియల్ పీ ఓ,పంచాయతీ అభివృద్ధి అధికారి

**అనంతపురం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త**



పన్నులు వసూలు చేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామపంచాయతీలో గత మూడు నెలల క్రితం ఏర్పాటు అయినా సిమ్స్ ఆస్పత్రి వారు పన్నును సకాలంలో చెల్లించి పంచాయతీకి ఆదర్శంగా నిలిచారని డియల్‌పీఓ విజయకుమార్, రాచానపల్లి గ్రేడ్ 2 పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి తెలిపారు. గ్రామం లో ఇంటి పన్నులు చెల్లిం చని వారి ఇంటివద్దకు వెళ్లి పన్ను వసూలుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ లో మూడు నెలల క్రితం ఏర్పాటు అయినా సిమ్స్ హాస్పిటల్ వారు రూ. 3 లక్షల పన్నును చెల్లించి పంచాయతీకి ఆదర్శంగానిలిచారని . పంచాయతీ లోని నివసించే ప్రజలతో పాటు, ప్రవేట్ కళాశాలలు, పాఠశాలల యజమానులు సిమ్స్ హాస్పటల్ వారి మాదిరిగే సకాలంలో పెండింగ్ ఉన్న ఇంటి పన్నులు నీటి, ఇతర పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీకి ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రామంలోని ప్రజలతో ఈ నెల లో పు వసూలు చేయించాలని కమిషనర్, కలెక్టర్,డిపిఓ, ఎంపీడీఓ,దేశాలు ఇవ్వడం జరిగిందని వారి ఆదేశాల మేరకు గ్రామంలో ఎవరైనా ఇంకా ఇంటి పన్ను నీటి పన్ను చెల్లించని వారు ఉంటే ఈ నెలలో పు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని వారు గ్రామ ప్రజలను కోరారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న, గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుందని కావున ఇంకా ఎవరైనా ఇంటి, నీటి,ఇతర పనులు చెల్లించకపోతే తప్పకుండా చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పన్ను వసూలు చేసే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు

**అనంతపురం రూరల్, మార్చి25 ప్రభాతవార్త**



చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం కందుకూరు, ఆకుతోటపల్లి, కృష్ణంరెడ్డిపల్లి గ్రామ పంచాయితీలలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ లు ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయితీ అభివృద్ధి అధికారి మల్లికార్జున వివిధ పార్టీ నాయకులతో కలసి బుధ వారం చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మూడు ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువ అయిందని వీటి వలన నగరం నుంచి వచ్చే ప్రజల కోసం ఆకుతోటపల్లి,కందుకూరు, కృష్ణంరెడ్డి పల్లి గ్రామాల నుంచి వివిధ గ్రామాలకు పోయే ప్రజల దాహంతో ఇబ్బంది పడకుండా గ్రామాలోని మెయిన్ రోడ్డు లో చల్లి వేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు నిత్యం తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో

**అనంతపురం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త**



ఇంటి ఇంటి చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామపంచాయతీ లో నివసించే ప్రజలందరూ తడి పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి సహకరిం చి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు కోరారు. కందుకూరు గ్రామంలో పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునతో కలసి ఉదయాన్నే వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగాఅయనమాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువచేయడం జరుగు తుందన్నారు. అనంతరం ఆయన చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి వెళ్లి అందులో తయారైన ఎరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

- విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేత



విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందచేసిన దృశ్యం

**తాడిపత్రిటౌన్, మార్చి 25 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని ఆంజనేయస్వామి మాన్యంలో ఉన్న ప్రభుత్వ కెజిబివి మైనారిటీ పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆటలు ఆడుకోవడానికి పరికరాలు లేవని విద్యార్థులు చెప్పడంతో వెంటనే వారికి క్రీడాసామాగ్రి కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజ్జి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్షావలి, మాజీ కౌన్సిలర్ సుశీలమ్మ, ఆంజనేయస్వామి మాన్యం ఇన్‌చార్జ్ కత్తి రామాంజులురెడ్డి పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యల పరిష్కారం కొరకు

## ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**అనంతపురం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లాపంచాయతీకార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని డి పి ఓ నాగరాజు నాయుడు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా సంబంధిత సమస్యలు ఎదురైన పక్షంలో ప్రజలు ఫోన్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించగలరు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేసి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడుననిసంప్రదించాల్సిన సమయం ఉదయం 9 ఏ ఎం నుంచి సాయంత్రం 6పి ఎం వరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ సిబ్బంది మదన్మోహన్ 9550480972 ప్రజలు ఈసేవలను వినియోగించుకొని తాగునీటి సమస్యలను తెలియజేయగలరని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు కోరారు.

## గవిమఠం హుండీల ఆదాయం రూ.2,09 లక్షలు

-పర్యవేక్షించిన ఉత్తరాధికారి, సహాయ కమీషనర్

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త


హుండీ లెక్కిస్తున్న దృశ్యం

పట్టణంలో ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలోని చంద్రమౌళీశ్వరస్వామి, గవి సిద్దేశ్వరస్వామి, పూర్వ పీఠాధిపతుల గద్దెల వద్దగల హుండీల ద్వారా మఠానికి 2,09,124 రూపాయలు ఆదాయం సమకూరింది. బుధవారం మఠం ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్‌ల పర్యవేక్షణలో భక్తులు మఠంలోని శాశ్విత హుండీల ద్వారా స్వామివార్లకు నగదు రూపంలో సమర్పించిన కానుకలను లెక్కించారు. గత ఏడాది హుండీల ద్వారా 1,78,175 రూపాయలు ఆదాయం సమకూరగా ఈ ఏడాది గత ఏడాది కంటే 30,949 రూపాయలు ఆదాయం పెరిగిందని సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయశాఖ కర్నూల్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయ సిబ్బంది, ఏజెంటు పి.రాజన్నగౌడ్, మఠం సిబ్బంది నారాయణస్వామి, గోపినాథ్, మధుబాబు, రఘు, కరిబసి, వెంకటేష్, అర్చకులు విరుపాక్షి, భక్తులు పాల్గొన్నారు.

## మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే లోకోషెడ్‌లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ..

గుంతకల్ రైల్వే మార్చి 25 ప్రభాతవార్త


రైల్వే లోకోషెడ్ లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే జరుపుకున్న మహిళా ఉద్యోగస్తులు

గుంతకల్ రైల్వే డివిజన్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ సుధాకర్ , బ్రాంచ్ సెక్రెటరీ శివాజీ ఆధ్వర్యంలో ఇలెక్ట్స్ లోకోషెడ్ మీటింగ్ హాల్ నందు ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వీరయ్య డిఇఇ టిఆర్ఎస్ఓ పాల్గొన్నారు. ఎస్ఆర్ఎంయు గుంతకల్ డివిజన్ ఏడీస్ కె. అశ్వని డివిజన్ ట్రెజరర్ కె. శ్రీనివాస శర్మ , డీజిల్ లోకో షెడ్ మహిళ కార్మికులు భారీ ఎత్తున పాల్గొన్నారు. కామ్రేడ్ కె.అశ్వని మాట్లాడుతూ డిజిల్ లోకొ షెడ్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులందరికీ ఎల్లప్పుడు మజ్దూర్ యూనియన్ అండగా ఉంటుందన్నారు. మహిళా ఉద్యోగస్తులకు ఏసమస్య ఉన్న మా యొక్క ఎస్ఆర్ఎంయు డీజిల్ బ్రాంచ్ ని కలవచ్చునన్నారు. మీకు ఏ ఇబ్బంది ఉన్న 24 గంటలు మీకోసం పనిచేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని మహిళలకు భరోసా కల్పించారు. మహిళా ఉద్యోగులకు కావాల్సిన సౌకర్యాలు,ప్రమోషన్ల ఎప్పటికప్పుడు అసెస్మెంట్ చేపిస్తూ ప్రమోషన్ల విషయంలో అలాగే డీజిల్ నుంచి ఎలక్ట్రికల్ షెడ్డు కు మారిన క్రమంలో ముఖ్యంగా మహిళలు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది. రెస్ట్ రూమ్స్ విషయంలో, టాయిలెట్స్ విషయంలో, డీజిల్ లోకోషెడ్‌లోసదుపాయాలు విషయంలో ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ ఆ సమస్యలను ఎంత వీలైతే అంత తొందరగా పరిష్కరించే దిశగ డిఎస్ విజయ్‌కుమార్ నేతృత్వంలో సమస్యలు అన్నిటిని పరిష్కరించడం జరిగిందన్నారు. మహిళా ఉద్యోగుల విషయంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బీరర్స్, ఆక్టివ్ మెంబెర్స్ ఎస్ఆర్ఎంయు బ్రాంచ్‌ట్రెజరర్ సి.శివన్న, వినోద్‌ప్రకాష్‌రాజ్, ఏ.ఓబయ్య, కె.శ్రీకాంత్, ఎస్. రామాంజనే యులు, జోసెఫ్, రవి, గోపాల్, కల్వాయిన్, రజేష్ ఖన్నా , మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించండి

మడకశిర ఆర్డీవో ఆనంద్ కుమార్

అమరాపురం మార్చి 25 ప్రభాతవార్త


ఆర్డీవో పాల్గొన్న దృశ్యం

మండల పరిధి లోని బసవనపల్లి గ్రామపంచాయతి వీర బొమ్మనహళ్లి గ్రామంలో బుధవారం రి సర్వేపై గ్రామసభ కు సంబంధించిన ముగింపు ఉండటంతో ముఖ్య అతిథులుగా మడకశిర రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. సందర్భంగా ఆర్డీవో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ బసవనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోఉండే గ్రామాల అన్నింటిలోనూ రీ సర్వే గ్రామసభ పూర్తి అయిన సందర్భంగా రైతుల నుంచి ఈ కేవైసీ పట్టా పాసు పుస్తకాలు తప్పు తడకలు లేకుండా పక్కాగా రీ సర్వేను నిర్వహించినట్లు ఆర్డీవో ఆనంద్ కుమార్ తెలియజేశారు. రైతుల భూముల వివరాలలోలోటుపాట్లున్న తప్పులున్న సరిదిద్దుతామని ఈ సందర్భంగా ఆర్డీవో తెలియజేశారు. సెటిల్ కాని భూములు మ్యూటేషన్, అడంగల్ కరెక్షను, పాసు పుస్తకాల్లో కరెక్షను తదితర వాటికి సంబంధించిన బుధవారం ఆర్డిఓ సమక్షంలో వీర బొమ్మనహళ్లి గ్రామంలో రీసర్వే పూర్తి చేసినట్టు తహసిల్దార్ లక్ష్మీ నరసింహం, ఆర్ఐ విన్సెంట్‌పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు, రెవెన్యూ కార్యదర్శి శివన్న విలేజ్ సర్వేయర్, వీఆర్ఏలు గ్రామస్తులు రీ సర్వేపై గ్రామసభలో రైతులకు అవగాహన కల్పించినట్టు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

గుంతకల్లు, మార్చి 25 ప్రభాతవార్త


కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

స్వచ్ఛ సర్వేక్షణ్-2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పారిశుద్ధ్య కార్యదర్శులు, కార్మికులు, మేస్త్రీలకు రక్త పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు చేశారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో రక్తదాన శిబిరం

గుత్తి, మార్చి 25 ప్రభాతవార్త


రక్తదానం చేస్తున్న దృశ్యం

పవర్‌స్టార్ రామ్‌చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గుత్తి పట్టణంలోని అఖిలభారత చిరంజీవి యువత, రామ్‌చరణ్ యువశక్తి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాటిల్ సురేష్, జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, మిద్దె ఓబులేష్, హరి, షెక్షావలి, రాజేష్, రవి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్


లాటరీ ప్రక్రియ ద్వారా మద్యం దుకాణాలకు లైసెన్సులు కేటాయిస్తున్న దృశ్యం

పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 25, ప్రభాతవార్త

మద్యం దుకాణాల కేటాయింపు ద్వారదర్శకంగా నిర్వహించినట్లు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలియజేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో బార్ లైసెన్స్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్, దరఖాస్తుదారుల సమక్షంలో ఈ లాటరీని నిర్వహించారు. ధర్మవరం టౌన్‌లో నోటిఫై చేసిన ఒక బార్ కోసం ముగ్గురు వ్యక్తుల నుండి మొత్తం 4 దరఖాస్తులు అందాయి. వీటిలో విజేత సక్సెస్‌ఫుల్ అప్లికెంట్ రవి కుమార్, రిజర్వ్ 1 2 విజయ్ కుమార్లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య

-సొంత భూమితోపాటు కౌలుకు భూమిని సాగు చేసిన రైతు

-అప్పులు పెరిగిపోవడంతో జీవితంపై విరక్తితో ఆత్మహత్య

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త


ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న బోయ సురేష్

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన రైతు బోయ రాగులపాడు సురేష్ (35) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి బిగించుకొని ఆత్మహత్య చేసుకోగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బోయ సురేష్‌కు గ్రామంలో 2 ఎకరాల సొంత భూమి ఉండగా గత 3 సంవత్సరాల నుండి మరో 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తుండగా వ్యవసాయంలో నష్టాల కారణంగా లక్షలాది రూపాయలు అప్పులు పెరిగినట్లు సమాచారం. ఈక్రమంలో తీవ్ర మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. మృతునికి భార్య సునీత, ముగ్గురు కొడుకులు సంతానం ఉన్నారు. భార్య పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి శిక్షణ తరగతులకు హాజరైన మండల క్లస్టర్ కన్వీనర్

అమరాపురం మార్చి 25 ప్రభాతవార్త


మంత్రి లోకేష్ తో మండల క్లస్టర్ కన్వీనర్ దృశ్యం

అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్ హేమావతి కృష్ణమూర్తి రెండో విడత మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ తరగతులకు హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి యువ నేత నారా లోకేష్ తో కలిసినట్లు క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పని చేద్దాం, పనిచేసిన వారిని గుర్తిద్దాం అని నినాదంతో పార్టీని బలోపేతం చేద్దామని, మరియు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసంక్షేత్రస్థాయి పర్యటన చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ శిక్షణ తరగతుల్లో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలు సలహాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఏ పార్టీలోనూ ఈ విధంగా శిక్షణ తరగతులు నిర్వహించడం లేదని కార్యకర్తల కష్టసుఖాలను తెలుసుకుంటున్నది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేసినట్లు తెలిపారు. కలసికట్టుగా పనిచేస్తే మనం ఆశించిన మార్పు సాధ్యం అవుతుందని. మధ్యవర్తులు లేకుండా క్షేత్రస్థాయిలో పనిచేసే వారిని నేరుగా గుర్తించాలన్నదే మా లక్ష్యం. అని ప్రస్తుతం చంద్రబాబు కోటరీ లేదు అనే విషయాన్ని గ్రహించాలన్నారు. అన్ని విషయాలను ఆయన నేరుగా తెలుసుకుంటున్నారు. నేను కూడా క్షేత్రస్థాయి నుంచి అభిప్రాయాలను తీసుకుంటాను. తెలుగుదేశం పార్టీలో మార్పును తీసుకువస్తామని తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకువెళ్తామని శిక్షణ తరగతుల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ శిక్షణ తరగతులకు హాజరైన మండల క్లస్టర్ కన్వీనర్ హేమావతి కృష్ణమూర్తి తెలిపారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

ధర్మవరంటౌన్ , మార్చి 25 ప్రభాతవార్త


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటుచేస్తున్న సబ్‌రిజిస్ట్రార్ తాయన్న

పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో గల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ తాయన్న చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసినట్టు సబ్ రిజిస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ

రొళ్ల మార్చి25(ప్రభాతవార్త):


తనిఖీ చేస్తున్న దృశ్యం

మండలంలోని దొడ్డమర్రవాట్టి సమీపంలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం ఆర్డిఓ ఆనంద్ కుమార్ స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. పాఠశాలలో గ్యాస్ కొరత పై ప్రిన్సిపల్ మైలారప్పను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. పాఠశాలలో 877 మంది విద్యార్థులు ఉండగా.. ఇక్కడ వంట చేయడానికి 8 మంది వంట సిబ్బంది కావలసి ఉండగా ఆరుగురు వంట సిబ్బంది ఉండాలని ఆర్డీవో దృష్టికి ప్రిన్సిపల్ తెలిపారు.

## తడి పొడి చెత్తను అందించి సహకరించండి...!

ప్రజలకు కూటమి నాయకులు పిలుపు

ధర్మవరం రూరల్ మార్చి 25 ప్రభాతవార్త


తడి పొడి చెత్త యంత్రాలను సిబ్బందికి అందిస్తున్న కూటమి నాయకులు

గ్రామాలు స్వచ్ఛతగా నిలవాలంటే పారిశుద్ధ్య కార్మికులకు తడి పొడి చెత్తను అందించి ప్రజల సహకరించాలని కూటమి నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి సంధి రెడ్డి శ్రీనివాస్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త తరలింపు తరలింపు యంత్రాల్లో వేసి స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి గ్రామీణ ప్రజల సహకరించాలన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత తరలింపు యంత్రాలను పంచాయతీలకు పంపిణీ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అనలేని కృషి చేస్తున్నారని వివరించారు. మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ప్రతి ఒక్కరు భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, ఏవో నబి రసూల్, ఆయా పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దిద్దుకుంట శ్రీధర్ రెడ్డి..

కొత్తచెరువు మార్చ్ 25 ప్రభాతవార్త.


ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్తలు చీమల రఘును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం కేంద్రం మండల పరిధిలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఇటీవల మృతి చెందిన గాయపడిన పలు కుటుంబాలను పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దిద్దుకుంట శ్రీధర్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించి కొంతమేర ఆర్థిక సహాయం చేశారు మండలంలో ఎర్రబల్లి బైరాపురం ఓబులదేవరపల్లి మీర్జాపురం తదితర గ్రామాల్లో పర్యటించి బాధ్యత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించారు అలాగే కొత్తచెరువు మండల కేంద్రంలో విజయనగర్ కాలనీకి చెందిన పి సుబ్బన్న ఇటీవల మృతి చెందగా అనాథలుగా ఉన్న సుబ్బన్న కుమార్తెలకు మనోధైరం కల్పించి పరామర్శించారు అలాగే బీసీ కాలనీలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న చీమల రఘు ను పరామర్శించే మనోధయం కలపించారు మండల కేంద్రంలో పలువురులు వైసీపీ నాయకులను కార్యకర్తలను కలిసి పరామర్శించి మన ధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, పాదయాత్ర వాల్మీకి శంకర్, వెంకట్రాముడు, అశోక్, ముస్లిం సోదరులు, పలువురు వైసిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ

అగళి మార్చి 25 ప్రభాతవార్త


గ్యాస్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న ఆర్డిఓ

ఆర్డిఓ ఆనంద్ కుమార్ అగళి శ్రీ దత్త ఇండియన్ గ్యాస్ గోడౌన్ ఆకస్మికంగా ఆర్డిఓ ఆనంద్ కుమార్ తనిఖీ చేశారు టాక్ వివరాలను పరిశీలించారు. సిలిండర్లకు ఎలాంటి సమస్య లేదని 45 రోజులు అనంతరం సిలిండర్లు అయిపోయిన వారు బుక్ చేసుకోవాలని తెలిపారు. సిలిండలను బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ప్రభుత్వం అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధాలు జరుగుతున్న కొరత లేకుండా ప్రజలకోవసరమైన గ్యాస్ సిలిండలను అందజేస్తుందని తెలిపారు వీరి వెంట తహసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర రావు వీఆర్వో దొడ్డే గౌడ గ్యాస్ ఏజెన్సీ అశోక్ ఉన్నారు.

## భూముల రీ సర్వే గ్రామసభలకు హాజరైన ఆర్డీవో ఆనంద్

అగళి మార్చి 25 ప్రభాతవార్త


రీ సర్వే గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీవో

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల రీ సర్వేను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా డొక్కలపల్లి అక్కకర్ర దేవరపల్లి గ్రామాల్లో ఈ సర్వే పై గ్రామ సభ జరిగింది రీ సర్వే అనంతరం రైతులకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వస్తాయి అందులో ఏమైనా తప్పులు దొర్లాయ రైతుల పేర్లు విస్తీర్ణం సర్వే నంబర్లు ఆధార్ నెంబర్లు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాలపై రైతులను ఆర్డిఓ అడిగి తెలుసుకున్నారు రీ సర్వే పగడ్బందీగా పూర్తి అయిన తర్వాత రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వస్తాయని ఆర్డీవో ఆనంద్ గ్రామ సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర రావు వీఆర్వో సూర్య ప్రకాష్ మండల సర్వేయర్ మారుతి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా కేశవనాయుడు

గుత్తి, మార్చి 25 ప్రభాతవార్త


ప్రత్యేక అధికారి బాధ్యతలు చేపట్టిన దృశ్యం

మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు గుత్తి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, డిఈఈ హేమచంద్రకుమార్, మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, సిబ్బంది ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## లేపాక్షి పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ

- రూరల్ సర్కిల్ స్టేషన్ కూడా లేపాక్షిలోనే

- జిల్లా ఎస్పి సతీష్‌కుమార్

లేపాక్షి, మార్చి 25 ప్రభాతవార్త


నూతన పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జిల్లా ఎస్పి సతీష్‌కుమార్


పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పి సతీష్‌కుమార్, కొణిదెల బాలాజీ

లేపాక్షి పోలీస్ స్టేషన్ ఆవరణంలో నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి సతీష్‌కుమార్, కేబి ఫౌండేషన్ అధ్యక్షుడు కొణిదెల బాలాజీలు బుధవారం భూమి పూజ చేశారు. వేద పండితులు శ్రీనివాస్‌కుమార్ వేద మంత్రోచ్ఛారణల నడుమ సాంప్రదాయ బద్ధంగా పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను సులభతరం చేసేందుకు, సమర్థవంతంగా నిర్వహించేందుకు లేపాక్షిలో ఆధునిక సౌకర్యాలతో నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామన్నారు. అదేవిధంగా లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు పోలీస్ సేవలను ఒకే చోట. అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ భవనం తోడ్పడుతుందన్నారు. హిందూపురంలోని సర్కిల్ కార్యాలయాన్ని లేపాక్షికి మారుస్తున్నట్టు ఎస్పి తెలిపారు. ప్రముఖ నిర్మాణ సంస్థ కేబి ఫౌండేషన్ అధ్యక్షులు కొణిదెల బాలాజీ సొంత నిధులను వెచ్చించి భవన నిర్మాణం చేపట్టడం పట్ల ఆయనను ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మహేష్, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, సిఐ ఆంజనేయులు, ఎస్ఐ నరేంద్ర, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లపై మున్సిపల్ అధికారుల ప్రత్యేక దృష్టి

- అద్దె బకాయిలపై కమీషనర్ సీరియస్

- మున్సిపల్ కాంప్లెక్స్‌లో 4 రూములు సీజ్

గుంతకల్లు, మార్చి 25 ప్రభాతవార్త


పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ లక్ష్మీదేవి


అద్దె బకాయి ఉన్న షాపును సీజ్ చేస్తున్న అధికారులు

పన్ను వసూళ్లపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. 11 ప్రత్యేక బృందాలతో బుధవారం ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి 26 లక్షలు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మీదేవి పాల్గొని గాంధీచౌక్ ప్రాంతంలోని సాధన ఫ్యాబ్రిక్స్ దుకాణదారుడు నుండి 50 వేలు, శ్రీనిధి నావెల్టీస్ నుండి 12 వేలు పన్ను వసూలు చేశారు. అద్దె బకాయిలపై కమిషనర్ సీరియస్ అయ్యారు. కూరగాయల మార్కెట్ రోడ్డు మున్సిపల్ కాంప్లెక్స్‌లోని బకాయిలు ఉన్న 4 దుకాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మీదేవి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆస్తి, నీటి, ఖాళీ స్థలాల పన్ను వసూళ్ల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆస్తి పన్ను ఒకేసారి చెల్లించిన వారికి ప్రభుత్వం 50 శాతం రాయితీ కల్పించిందన్నారు. పన్ను చెల్లింపు కోసం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జయరాం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఎర్రిస్వామి, రామాంజనేయులు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుత్తిలో 25 గ్యాస్ సిలిండర్లు సీజ్

గుత్తి, మార్చి 24 ప్రభాతవార్త


సిలిండర్లను సీజ్ చేసిన దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాల్లో బుధవారం తహశీల్దార్ పుణ్యవతి, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో అక్రమంగా గ్యాస్ వినియోగిస్తున్న హోటళ్లపై మెరుపు దాడులు నిర్వహించారు. దాదాపుగా 90 శాతం పైగా వాణిజ్య గ్యాస్ సిలిండర్లు కాకుండా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో 25 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేశారు. దాడుల వ్యవహారం గురించి తెలిసిన పలు హోటళ్లు దాదాపుగా మూతపడ్డాయి. నిబంధనల మేరకు గ్యాస్ వినియోగించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి బాలికల గురుకుల పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

గుత్తి, మార్చి 25 ప్రభాతవార్త


సరస్వతీదేవి విగ్రహం ప్రతిష్ఠించిన దృశ్యం

గుత్తి పట్టణంలోని ఏపి గురుకుల పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా వేదపండితులు హోమం నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విద్యార్థినిలు విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదగాలని పూర్వ విద్యార్థులు ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం వెంకటనారాయణ విద్యార్థుల సౌకర్యార్థం పుస్తకాలను, అదేవిధంగా పాఠశాలకు బుక్‌సెల్ఫ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వాతి, పూర్వ విద్యార్థులు ఎక్సైజ్ సిఐ ఉమాదేవి, డాక్టర్ ఉషారాణి, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ముందస్తు ప్రచారాన్ని అడ్డుకున్న విద్యార్థి సంఘాలు

- ఎంఈఓకు సమాచారం, హెచ్చరించడంతో వెళ్లిపోయిన కళాశాల సిబ్బంది



విద్యార్థి సంఘాలు ముందస్తు ప్రచారాన్ని అడ్డుకోగా కళాశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎంఈఓ ఈశ్వరప్ప

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త

విద్యా సంవత్సరం ముగియకుండానే ఉరవకొండ పట్టణంలో బుధవారం అనంతపురానికి చెందిన తేజ జూనియర్ కళాశాల సిబ్బంది వివిధ ప్రధాన కూడళ్లలో పోస్టర్లు అతికించి ప్రచారం చేస్తుండగా వివిధ విద్యార్థి సంఘాలు అడ్డుకున్నాయి. కళాశాలకు చెందిన వాహనాన్ని స్థానిక కవిత సర్కిల్లో అడుకున్న విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల సిబ్బందిని నిలదీశారు. ఈ క్రమంలోనే మండల విద్యాధికారి ఈశ్వరప్పకు సమాచారం అందించడంతో ఆయన అక్కడికి చేరుకొని కళాశాల సిబ్బందితో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారం, అడ్మిషన్లు నిర్వహించరాదని మరొకమారు ఇలాంటివి ఇక్కడ చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి ప్రచార వాహనాన్ని పంపించేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షల్లో విద్యార్థులకు ర్యాంకులు తెప్పిస్తామంటూ లేని సౌకర్యాలు ఉన్నట్లు ప్రచారం చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను బురిడి కొట్టిస్తున్న కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలు జరుగుతుండగా విద్యా సంవత్సరం ముగియకుండానే పాంప్లేట్లు, పోస్టర్లు ముద్రించి ప్రచారం చేస్తూ అడ్మిషన్లు సైతం నిర్వహిస్తున్నారని విద్యాశాఖ ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు సాకే పురుషోత్తం, పీఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఎంఆర్‌సీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు పృధ్వీరాజ్, పీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హిరణ్య తదితరులు పాల్గొన్నారు.

## రిసర్వేకు రైతులు సహకరించండి ఆర్డిఓ



రైతులతో మాట్లాడుతున్న ఆర్డిఓ ఆనంద్ కుమార్

రొళ్ల మార్చి 25 (ప్రభాతవార్త)

రైతుల భూములు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీసర్వే చేసి పట్టాదారు పుస్తకాలు ఇవ్వడం ద్వారా సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని మడకశిర రెవిన్యూ డివిజన్ ఆర్డిఓ ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం రొళ్ల మండలం తూబినకుంటగ్రామంలో రీసర్వేపై అవగాహనసదస్సు, నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రైతులు రీసర్వే సిబ్బందికి సహకరించి తమ భూములను సర్వే చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా కోశాధికారి జె. రంగనాథ్ కి ఘన సన్మానం



బిజెపి జిల్లా బీజేవైఎం కోశాధికారికి సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం మార్చి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని అలదపల్లిపంచాయితికి చెందిన బిజెపియువ నాయకుడుజె. రంగనాథ్‌కి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బిల్లుకుళ్ళాయప్పయాదవ్ ఆధ్వర్యంలో సత్యసాయిజిల్లా బీజేవైఎం కోశాధికారిగా జిల్లాస్థాయి పదవిని కేటాయించడంతో అలదపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కూటమినాయకులు ఘనంగాసన్మానకార్యక్రమాన్నినిర్వహించారు. బీజేవైఎం జిల్లా కోశాధికారిగా జె. రంగనాథ్ ని నియమించడంతో కూటమి నాయకులు ఆలదపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ పాండురంగప్ప, అమరాపురం జడ్పీటీసీ పీఆర్ నరసింహమూర్తి, పంచాయతీ కన్వీనర్ యంజారప్ప, మాజీ సర్పంచ్ చంద్రప్ప, డీలర్ తిప్పే స్వామి, నాయకులుశివకుమార్, వడ్డె రమేష్, ముత్తరాజు, హనుమంతు, శివన్న, రాజు, ఈశ్వరప్ప, వడ్డే వెంకటేష్, జగన్నాథ్ మరియు జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులుసన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది పంచాయతీ అభివృద్ధికి మీయొక్కసహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. బిజెపి పార్టీ తరఫున ఎల్లవేళలా మీకు అండగా ఉంటామని జె. రంగనాథ్ పిలుపునిచ్చారు.

## నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన ఏఐవైఎఫ్ నాయకులు

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి నవీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక మండల తహశీల్దార్‌కుసమాఖ్య ఇతరనాయకులతో కలిసి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే పెద్దఎత్తున యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పుకొచ్చిన కూటమి నేతలు అధికారంలోకి రాగానే హామీలను విస్మరించారన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగులకు నెలకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి, వాలంటీర్ వ్యవస్థ కొనసాగించి వేతనం 10,000 రూపాయలకు పెంపు లాంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇటీవల విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో కేవలం 10,060 ఉద్యోగాల కల్పనకే పరిమితం చేయడం నిరుద్యోగులను నిరాశకు గురి చేసిందన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను నియంత్రించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సమాఖ్య నాయకులు రాజు, సూర్య, పండు తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లలో వినియోగిస్తున్న 17 డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లు సీజ్

- మండల రెవెన్యూ అధికారి పాటిల్ భోగనగౌడ్

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త



పట్టుబడిన డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లతో తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ సిబ్బంది

జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉరవకొండ పట్టణంలోని వివిధ హోటళ్లలో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి 17 డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లను సీజ్ చేయడం జరిగిందని తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ తెలిపారు. హోటళ్లలో కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు కాకుండా ఎవరైనా డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లను వినియోగిస్తే వారిపై పౌర సరఫరాశాఖ చట్టం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ స్పష్టం చేశారు. సీజ్ చేసిన డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని ఆయన వివరించారు.

## ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణపట్ల ఎంఆర్‌పీఎస్ సంబరాలు

- పీఎం, సీఎం, డి.సీఎం, మినిస్టర్స్, ఫెర్రర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త



చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించడంపై ఉరవకొండ పట్టణంలో బుధవారం ఎంఆర్‌పీఎస్ సంబరాలు జరుపుకుంది. తొలుత ప్రదర్శనగా వెళ్లిన నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కవితా హోటల్ కూడలికి చేరుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్డీటీ సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించడం ద్వారా పేదలకు నిరాటంకంగా సేవలు కొనసాగనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు కౌకుంట్ల రవి, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి మధుకర్, డివిజినల్ కార్యదర్శి ఎం.రామాంజినేయులు, నాయకులు మోపిడి తిప్పయ్య, రాము, గోవిందు, రామకృష్ణ, బుడబుక్కల గోపాల్, నారాయణస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షకు 26 మంది విద్యార్థుల గైర్హాజరు

- సజావుగా జరిగిన ఫిజికల్ సైన్సు పరీక్ష

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన ఫిజికల్ సైన్సు పరీక్షకు 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. 5 సెంటర్లలో జరిగిన పరీక్షకు 1,149 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26 మంది గైర్హాజరుకాగా 1,123 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65073) 250 మంది విద్యార్థులకుగాను ఇద్దరు గైర్హాజరుకాగా 248 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65074) 250 మంది విద్యార్థులకుగాను ఏడుగురు గైర్హాజరుకాగా 243 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65075) 246 మంది విద్యార్థులకుగాను నలుగురు గైర్హాజరుకాగా 242 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రంలో (కోడ్: 65076) 250 మంది విద్యార్థులకుగాను ఆరుగురు గైర్హాజరుకాగా 244 మంది హాజరయ్యారు. ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65077) 153 మందికిగాను ఏడుగురు గైర్హాజరుకాగా 146 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో వివరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్‌మేళాకు విశేష స్పందన

- మెడ్‌ప్లస్‌లో వివిధ ఉద్యోగాలకు 48 మంది విద్యార్థుల ఎంపిక




జాబ్‌మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల జవహర్ నాలెడ్జ్ కేంద్రం (జేకేసీ), ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ మెడికల్ రిటైల్ సంస్థ మెడ్‌ప్లస్ సహకారంతో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన కనిపించింది. కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన జాబ్‌మేళాలో మెడ్‌ప్లస్ సంస్థకు చెందిన బెంగళూరు హెచ్‌ఆర్ మేనేజర్లు ఆర్.సందీప్, బి.సలీమ్ పాల్గొని ఉద్యోగార్థం వచ్చిన 130 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి సర్టిఫికేట్లను, అనుభవంను గుర్తించి 48 మందిని ఫార్మసిస్టు, ఫార్మసీ ఎయిడ్, కస్టమర్ సర్వీస్ అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకొని వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని జీవితాల్లో స్థిరపడాలని సూచించారు. జాబ్‌మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి డా॥జి.అయ్యన్న, జేకేసీ ఫుల్ మెంటర్ కె.పి.నాగేంద్రగౌడ్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ కె.ఎం.రాజేష్, జేకేసీ కో ఆర్డినేటర్ ఎస్.నారాయణస్వామి, అధ్యాపకులు డా॥బి.వెంకటరాముడు, ఎన్.వెంకటేశులు, ఎం.సుధాకర్, డా॥పి.రమేష్‌బాబు, ఎం.పరమేష్ తదితరులు పాల్గొన్నారు.




ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో ప్రిన్సిపాల్, మెడ్‌ప్లస్ సంస్థ బాధ్యులు

## పోలీస్ స్టేషన్‌కు ముఖ్య నేతల చిత్రపటాలు

రొళ్ల, మార్చి 25 (ప్రభాతవార్త):




ఎస్ఐకు చిత్రపటాలు అందజేస్తున్న దృశ్యం

రొళ్ల మండల పోలీస్ స్టేషన్ కు ముఖ్య నేతల చిత్రపటాలను అందజేశారు. బిజెపి, జనసేన, పార్టీ నాయకులు కలిసి బుధవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఎస్ఐ గౌతమికు అందజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త రంగస్వామి, బిజెపి మండల అధ్యక్షుడు బద్రీ నాయక్ జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు గోపి, పరమేష్, హనుమంతరాయప్ప, దొడ్డహనుమప్ప పాల్గొన్నారు.

## దాహంతో అలమటిస్తున్న వానర సైన్యం

రొళ్ల మార్చి 25 (ప్రభాతవార్త):



నీటి తొట్టె పై గుంపులుగా నీరు తాగుతున్న వానరులు

మండలంలో ఎండలు మండుతుండటంతో అడవుల్లో నీటి వనరులు అడుగంటాయి. దీంతో మూగజీవాలు నీటి కోసం గ్రామాల వైపు పరుగులు తీస్తున్నాయి. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయ ఆవరణంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెల వద్ద వానరాలు నీటిని తాగేందుకు పడరాని పాట్లు పడుతున్నాయి. ఎండ తీవ్రత నుంచి మూగజీవాలను కాపాడేందుకు నీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## గ్యాస్ గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ

గుడిబండ మార్చి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్యాస్ గోడౌన్, కార్యాలయాన్ని మడకశిర ఆర్డీఓ ఆనంద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని గ్యాస్ కార్యాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం గోదాములోని గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు సరఫరా చేయకుండా సిలిండర్లను పక్కదారి పట్టించినట్లు తేలితే ఏజెన్సీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోను కాకుండా గ్యాస్ వాడకాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరా చేసే సమయంలో స్టాక్ రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, గోదాము ప్రాంగణంలో భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం చేరుకుని మండల వ్యాప్తంగా ఉన్న సర్వేయర్లతో, వీఆర్‌ఓ లతో సమీక్ష నిర్వహించి భూరీసర్వే పకడ్బందీగా నిర్వహించి మండలంలోని భూమి కలిగిన రైతులకు ఎలాంటినష్టం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ నేలకోటప్ప, మండలసర్వేయర్ పణికిషోర్, వీఆర్‌ఓలు సచివాలయాల సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది, శ్రీవిష్ణుప్రియ గ్యాస్‌ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిటి అధ్వర్యంలో ఉండబండ ఎస్సీ కాలనీలో మంచినీటి బోరు ఏర్పాటు

ఆర్డిటికు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



నూతనంగా ఏర్పాటుచేసిన మంచినీటి బోరు వద్ద కాలనీవాసుల సందడి

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్డిటి సంస్థ సహకారంతో కొత్తగా బోరు త్రవ్వించి మోటార్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న మంచినీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. ఈ బోరు ఏర్పాటు ద్వారా కాలనీ ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆర్డిటి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయి కిరణ్, నాగేంద్ర, బండెప్ప సుంకన్న, అశోక్, అభి, సుంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## కణేకల్లు క్రాస్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



కనేకల్ మార్చి 25 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ఆర్డిటి సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ సాధ్యమైన నేపథ్యంలో, అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ మండలం కణేకల్లు క్రాస్‌లో ఉన్న ఆర్డిటి ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు తనయుడు, యువ నాయకుడు కాలవ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలువ భరత్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు పూల మాలలతో మరియు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం సామాజిక సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పది ఫిజికల్ సైన్స్ పరీక్ష కి 268 మంది విద్యార్థులు గైర్హాజరు..

కొత్తచెరువు మార్చి 25 ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ఫిజికల్ సైన్స్ పరీక్షకి 268మందివిద్యార్థులు గైరహాజరయ్యారని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు ఈమేరకు జిల్లాలో 107పరీక్షకేంద్రాల్లో 22099 మంది విద్యార్థులు ఫిజికల్ సైన్స్ పరీక్ష రాయవలసి ఉండగా వారిలో21,831 మంది విద్యార్థులు పరీక్షకుహాజరయ్యారు268 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరు నమోదు 98.79 శాతం నమోదు కావడం జరిగింది.

## చన్న మల్లయ్య విజయంతో జెడిఎస్ కార్యకర్తల్లో హర్షం



చన్నమల్లయ్యను అభినందిస్తున్న జెడియస్ పార్టీ కార్యకర్తలు

పావగడ, మార్చి 25 ప్రభాతవార్త

తుముల్ పావగడ డైరెక్టర్ స్థానానికి చన్న మల్లయ్య బుధవారం జరిగిన రీకౌంటింగ్ ఎన్నికల ఫలితాలలో నాలుగు ఓట్ల తేడాతో చంద్రశేఖర్ రెడ్డిపై చన్నమల్లయ్య విజయం సాధించడంతో పావగడ తాలూకాలోని జెడిఎస్ కార్యకర్తల్లో హర్షం నెలకొంది 2024లో జరిగిన తుముల్ పావగడ డైరెక్టర్ స్థానానికి పావగడ తాలూకా నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున చంద్రశేఖర్ రెడ్డి జెడిఎస్ పార్టీ తరఫున చన్నమల్లయ్యలు పోటీ చేయగా ఒక్క ఓటు తేడాతో చంద్రశేఖర్ రెడ్డి విజయం సాధించినట్లు అప్పటి ఎన్నికల అధికారి ప్రకటించారు. దానిని సవాల్ చేస్తూ చన్నమల్లయ్య న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రీకౌంటింగ్ జరపాలని హైకోర్టు ఆదేశించడంతో బుధవారం తుంకూరు జిల్లా అధికారి కార్యాలయంలో సహకార శాఖ ఆవరణంలో రీకౌంటింగ్ నిర్వహించగా నాలుగు ఓట్ల తేడాతో జెడిఎస్ అభ్యర్థి చన్నమల్లయ్య విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. జెడిఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పావగడ పట్టణంలో బాణసంచా పేలుస్తూ హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కెయం తిమ్మరాయప్ప, జెడియస్ పార్టీ నాయకులు ఆర్‌సి అంజినప్ప, తిమ్మారెడ్డి, సొగడువెంకటేష్, రాజశేఖర్, గడ్డం తిమ్మరాజు, మను మహేష్, గంగాధర్ నాయుడు, భరత్, కావలగెరె రామంజినేయ, తదితరులు చన్నమల్లయ్యను పూల మాలలతో సత్కరించి అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెట్టు విశ్వనాథ్ రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

కనేకల్ మార్చి 25 ప్రభాతవార్త :

రాయదుర్గం నియోజకవర్గం, కణేకల్ మండలం బేణికల్ గ్రామానికి చెందిన కె. తిప్పయ్య కుమారుడు మారుతి మరియు నీలమ్మ ల వివాహ వేడుక హీరేహాళ్ మండలం నాగలాపురం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ బీరప్ప దేవస్థానంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక సందర్భంలో రాయదుర్గం నియోజకవర్గ యువనాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శ్రీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ కార్యక్రమంలో స్థానికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకకు ఉల్లాసభరిత వాతావరణం అందించారు.

## కార్యకర్తను పరామర్శించిన ధర్మతేజ

కళ్యాణదుర్గం, మార్చి 25 ప్రభాతవార్త



కార్యకర్తను పరామర్శిస్తున్న కళ్యాణ్ దుర్గం ఇంచార్జ్ ధర్మ తేజ

కళ్యాణదుర్గం మండలం దిగువతాండాకు చెందిన టీడీపీ కార్యకర్త వెంకటేష్ నాయక్ వెన్ను సమస్యతో బాధపడు తున్న విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ నేడు గ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేష్ నాయక్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల్యం గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కన్నుమూత

కనేకల్ మార్చి 25 ప్రభాతవార్త:



మాల్యం గ్రామంలోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు జంగం మహేష్ స్వామి మధ్యాహ్నం4గంటలకు అకస్మాత్తుగా హార్ట్ సమస్య కారణంగా మరణించారు. ఈ దుస్థితి వార్త తెలిసిన వెంటనే రాయదుర్గం వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి మాల్యం గ్రామానికి చేరుకుని మహేష్ స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు మరియు సానుభూతి తెలియజేశారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు మహేష్ స్వామి మరణానికి తీవ్ర దుఃఖం వ్యక్తం చేశారు. ఆయన పార్టీ అభివృద్ధి మరియు గ్రామ ప్రజల సంక్షేమానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

## డెకాయ్ ఆపరేషన్ నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు

పుట్టపర్తి, మార్చి 25, ప్రభాతవార్త

పుట్టపర్తి ఎక్స సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలపై అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్యా ఆధ్వర్యంలో బుధవారం డేకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. మద్యం దుకాణాల్లో ఎం ఆర్ పి ధరలకే మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు నిర్ధారించుకున్న తర్వాత సదరు షాపులను తనిఖీ చేశారు. తదుపరి స్టేషన్ కి వచ్చి స్టేషన్ పనితీరు గురించి రివ్యూ చేసి నాటు సారాయి, గంజాయి, నకిలీ మద్యం అంతరాష్ట్ర మద్యం, మద్యం దుకాణాలలో జరిగే అక్రమాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఉమామనోహర్ రాజు, ట్రైని సబ్ ఇన్స్పెక్టర్ నాగ శ్రీ సిబ్బంది పాల్గొన్నారు.



ఎక్షైజ్ అధికారులు సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

